# శ్రీ సహస్ర లింగార్చన పూజా విధానము

## ఈ గ్రంథంలో "అపూర్వ" విశేషాలు

– డా|| రేమెళ్ళ అవధానులు

**I.** ఈ గ్రంథంలో ఆరు రకాల అభిషేక విధానాలను జేర్చడం జరిగింది.

1. సద్యోజాత విధాన రుద్రాభిషేకము
2. లఘున్యాసపూర్వక రుద్రాభిషేక విధానము
3. మహాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేక విధానము
4. మహాన్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేక విధానము
5. పాశుపత విధాన రుద్రాభిషేకము
6. సహస్రలింగార్చన పూజావిధానము

   i) సమయాభావంతో ఇబ్బందిపడుతున్న భక్తులకు తక్కువ సమయంలో రుద్రాభిషేకం చేసుకోవడానికి, పైన పేర్కొన్న మొదటి రెండు పద్ధతులు బాగా ఉపయోగిస్తాయి.

   ii) కార్తికమాసంలోను, మిగిలిన పర్వదినాలలోను, మహాన్యాస పారాయణ చేసుకొని, అన్యోన్య సహాయంతో, పదకొండు సార్లు, లేక, కనీసం ఒకసారైనా రుద్రాభిషేకం చేసుకుందా మనుకునే భక్తులకు మూడవ, నాలుగవ పద్ధతులు ఉపయోగిస్తాయి.

   iii) కొన్ని విషమ సమయాలలో, పరమశివుని అనుగ్రహం వలన మాత్రమే ఆ సమస్యలనుండి బయటపడగలమనే విశ్వాసంగల వారికి, పాశుపత విధానం చక్కగా ఉపయోగిస్తుంది.

   iv) 16 ఆవరణల దేవతలతో కూడి ఉన్న పరమశివుని, మనసా వాచా, కర్మణా సంపూర్ణ అర్చన చేసుకుందామని, ఎంతసేపైనా పరవాలేదు అని అనుకొనేవారికి, సహస్రలింగార్చనావిధానం చాలా ఉపకరిస్తుంది.